# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : .......................  తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. మ్రోగిన గంటలు పాఠంలోని మొదటి 8 గేయ పంక్తులు వినిపించి క్రింది ప్రశ్నలను అడగండి.

1. ఈ గేయం దేని గురించి చెబుతుంది?
2. గుడిలోని గంటల ప్రత్యేకత ఏమిటి?
3. మీరు చూసిన దేవాలయం గురించి చెప్పండి.
4. భగవంతుడు మనం ఎలా ఉంటే మెచ్చుకొంటాడు?
5. నేడు మానవ సంబంధాలు ఎలా ఉన్నాయి?

## II. అ. క్రింది గేయ పంక్తులను చదివి వరస క్రమంలో రాయండి.

కొత్త జగం, కొత్త యుగం భరతావని నిండ
అర్థమత్తు, లహంకృతులు అంధమతులు రాని
ఎత్తమంటే! ఎత్తు, ఎత్తు ఆకాశం నిండా!
నిరుపేదలు, నిర్భాగ్యులు, నిరంకుశులు లేని
ఎత్తండి, ఎత్తరేం? స్వాతంత్ర్యపు జెండా!

.......................................................................
.......................................................................
.......................................................................
.......................................................................

ఆ. క్రింది వాక్యాలు చదివి తప్పొప్పులను గుర్తించండి. సరి చేసి రాయండి. మన స్వాతంత్ర్యానికి గురు అయిన ఈ జెండను ఎగరెయడి. ఆకాశమంతట ఇది రెపరెపలడాలి. విను విధులంటునటుగా ఎగరెయాలి. ఎదరో విరులు పాణాలను లెకచేయకుండా పొరడి సాధించిన స్వాతంత్ర్యాన్ని ఇది గురు.

ఇ. ఈ క్రింది పేరాను చదవండి. మూడు ప్రశ్నలు తయారు చేయండి.

ఒక అడవిలో ఒక కాకి, ఎలుక, తాబేలు స్నేహంగా ఉండేవి. కాకి పేరు లఘుపతనకం, ఎలుక పేరు హిరణ్యకం, తాబేలు పేరు మంథరం. ఇవి ఎప్పుడూ కలిసి మెలిసి ఉండేవి. ఒక రోజు ఒక జింక భయంతో పరుగెత్తుతూ ఈ స్నేహితుల దగ్గరికి వచ్చింది. ఈ జింక ఎవరో, ఎందుకు పరుగులెత్తుతూ వస్తుందో ఆ స్నేహితులకు అర్థం కాలేదు. ఎందుకైనా మంచిదని తాబేలు నీటి మడుగులోకి జారుకుంది. ఎలుక కలుగులోకి దూరింది. కాకి చెట్టు మీది కెగిరి ఒక కొమ్మ మీద వాలి చుట్టూరా చూసింది.

## III. క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయండి.

**అ. ఈ కింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. "అహంకారులు, అజ్ఞానులు, ధనదాహం కలవారు లేని దేశం కావాలని" కవి కోరుకున్నాడు కదా! ఇలా ఎందుకు కోరుకొని ఉంటాడు?
2. చెడ్డవాళ్ళతో స్నేహం వల్ల ఎలాంటి కష్టాలు, నష్టాలు రావచ్చు?
3. మీ తల్లిదండ్రులకు మీరెలా సేవచేయదలచారో రాయండి.
4. ఎలుక, తాబేలు, కాకి మంచి మిత్రులని ఎలా చెప్పగలరు? వివరించండి.
5. దినపత్రికలలో క్రీడా వార్తలతో పాటు ఇంకా ఏఏ రకాల వార్తలు ఉంటాయి.?

**ఆ. ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి**

1. "ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా" గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.
2. చిత్రాంగుడి వృత్తాంతాన్ని 10 వాక్యాల్లో రాయండి.
3. మీకు ఏ ఆట అంటే ఇష్టం? ఎందుకు? ఆ ఆటలో మంచి క్రీడాకారులుగా ఎదగడానికి ఏం చేస్తారో పది వాక్యాలలో రాయండి.

## IV. ఈ క్రింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**అ. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అర్థాలు తెలిపి తిరిగి వాక్యాలు రాయండి.**

1. హిమాలయ <u>గిరులు</u> మంచుతో కప్పి ఉంటాయి.
2. తామరలు <u>కొలనులో</u> పూస్తాయి.
3. <u>అంధమతులు</u> రాజ్యాన్ని సరిగా పాలించలేరు.

ఆ. క్రి ంది పట్టికలోని ప్రకృతి - వికృతి పదాలను జతపరచండి.

| | |
|---|---|
| అ. అటవి | 1. రాత్రి |
| ఆ. స్నేహం | 2. అడవి |
| ఇ. రాతిరి | 3. నెయ్యం |

ఇ. క్రింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను వ్యతిరేక అర్థంలో మార్చి రాయండి.

1. <u>చెడ్డ వాళ్లతో</u> స్నేహం వల్ల <u>నష్టాలు</u> వస్తాయి.

..........................................................................

2. ఆ ప్రదేశంలో పాములు <u>ఎక్కువగా</u> తిరుగుతుంటాయి.

..........................................................................

4. <u>దుష్టులకు దూరంగా</u> ఉండాలి

..........................................................................

## V. ఈ క్రింది ప్రశ్నలకు ఏదైనా ఒకటి రాయండి, చెప్పండి

అ. క్రింది పదాలు చదవండి. వీటిని ఉపయోగించి మరొక కథను రాయండి.

అడవి - స్నేహం - చుట్టు పక్కల - అల్లాడిపోతున్న - అపాయం - ఆపద - కొంపమునిగింది. - ఉపాయం - నివ్వెరపోయింది - ఆనందం.

ఆ. "ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా" గేయాన్ని అభినయించండి.

ఇ. మీకు నచ్చిన చిత్రాన్ని గీసి దాని గురించి రాయండి.

## VI. ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమాధానము ఇవ్వండి.

1. సృష్టిలో తీయనిది స్నేహమని అంటారు. మీకున్న మంచి మిత్రులు ఎవరు? వాళ్ళకున్న మంచి గుణాలు చెప్పండి, రాయండి.
2. ''మానవ సేవే మాధవ సేవ'' అనేది నీతిని తెలిపే సూక్తి. ఇలాంటి నీతి వాక్యాలు (సూక్తులు) 5 రాయండి.
3. ''మణిపూసల'' పాఠంలో వేమన, సుమతీ శతక పద్యాలు విన్నారు కదా! మీకు నచ్చిన ఏవైనా మూడు పద్యాలు చెప్పండి.

## VII. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ. ఈ పట్టికలోని అక్షరాలు చదవండి. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| |
|---|
| అ, ఆ, ఈ, క, చ, ఏ, జా, జ, ఠ, ప, య, ఇ, ఊ, న, శ, హా, |
| డ, మ, జ, ఐ, ఓ, వ, భ |

1. అచ్చు అక్షరాలు రాయండి.

   ........................................................................................................................

2. హల్లు అక్షరాలు రాయండి

   ........................................................................................................................

3. పరుషాలకు సంబంధించిన అక్షరాలు రాయండి.

   ........................................................................................................................

ఆ. క్రింది సామాన్య వాక్యాలను కలిపి రాయండి.

1. శ్రీకాంత్ అన్నం తిన్నాడు.
   శ్రీకాంత్ బడికి వచ్చాడు.

   ..............................................................................................

2. మాధవి బాగా చదివింది.
   మాధవి ఎక్కువ మార్కులు తెచ్చుకున్నది.

   ..............................................................................................

3. గౌతమి బాగా పాడింది.
   గౌతమి అందరి మన్ననలు పొందింది.

ఇ. క్రింది పదాలను కలిపి రాయండి. సంధి పేర్లు రాయండి.

1. చాలిన + అంత = ..............................
2. భరత + అవని = .................................
3. రెక్కలు + వచ్చిన = ...........................